మంగళ వారం
21-11-2023
సంపుటి - 08,
సంచిక - 393
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY


తెలుగు వార్త పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే దోపిడీ

## మోసం చేయడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందే

- తెలంగాణ ఇస్తామని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్
- చిరుమర్తికి కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వాలి
- నకిరేకల్ సభలో సిఎం కెసిఆర్ పిలుపు
- ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం
- ఫిట్‌నెస్ ఛార్జీలు, సర్టిఫికెట్ జారీలను మాఫీ చేస్తా
- మానకొండూరు సభలో సిఎం కెసిఆర్ హామీ
- ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం
- ఫిట్‌నెస్ ఛార్జీలు, సర్టిఫికెట్ జారీలను మాఫీ చేస్తా
- మానకొండూరు సభలో సిఎం కెసిఆర్ హామీం



నకిరేకల్,నవంబర్20(సమ సమాజం)ః కాంగ్రెస్ పార్టీ తాము గెలిస్తే తెలంగాణ ఇస్తమని 2004లో టీఆర్‌ఎస్ పార్టీతోటి పొత్తు పెట్టుకున్నదని, ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన మాట తప్పిందని సీఎం కేసీఆర్ అన్నారు. మోసం చేయడంలో ఆ పార్టీ ముందుంటుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నకిరేకల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం. ఎవ్వళ్లు ఏం చేసిండ్రు. ఎవరి చేతిలో అధికారం ఉంటే ఏం చేస్తరు. ఎవ్వళ్లు ప్రజల కోసం పాటు పడుతారు అనేది ఆలోచించి మీరు ఓటేసినట్టే అయితే మీకు లాభం జరుగుతది. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నర్రా రాఘవరెడ్డి ఎండిపోయిన వరి కంకులు చూపిస్తుండే. కరెంట్ కోసం రోజు కొట్లాడుతుండే. విజయవాడ రోడ్డు అప్పుడప్పుడు బంద్ చేపిస్తుండే. అప్పుడుప్పుడు అసెంబ్లీలో కంకులు తెచ్చి చూపిస్తుండే. అటువంటి మహానాయకుడు ఈ గడ్డ మీద పుట్టారు. కమ్యూనిస్టు సోదరులకు మనవి చేస్తున్నా. ఇక్కడ మీరు పోటీలో లేరు. మీ ఓట్లు ఎవరికో వేసి మోరిలో పడేయకండి. ఒక ప్రగతికాముకమైన బీఆర్‌ఎస్ పార్టీకి దయచేసి వేయండి. లింగయ్యకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నా అని కేసీఆర్ కోరారు.ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు ఆగమాగం కావద్దని, ఎవరో చెప్పిన మాటలు పట్టుకుని ఓట్లు వేయవద్దని, ఆచితూచి, బాగా ఆలోచించి ఓట్లు వేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ఈ జిల్లా మహనీయులు పుట్టిన జిల్లా అని కొనియాడారు. 'ఈ జిల్లా వట్టికోట ఆళ్వారు స్వామి పుట్టిన జిల్లా. ఇది నర్రా రాఘవరెడ్డి ఉద్యమాలు చేసిన గడ్డ. బాగా చైతన్యం ఉండే ప్రాంతమని నా విశ్వాసం. ఎన్నికలు వస్తుంటయ్.. పోతుంటయ్. ఎన్నికలు రాగానే గడబిడ గావద్దు. ఎవరో చెప్పింది నమ్మి ఓటేయొద్దు. బాగా ఆలోచించి ఓటేయాలె. అందుకు కావాల్సిన ప్రజాస్వామ్య పరణతి మనలో రావాలె. మీరు ఆషామాషీగా ఓటేస్తే గెలువాల్సిన వాళ్లు కాకుండా ఇతరులు గెలుస్తరు. అప్పుడు వాళ్ల పాలన బాగున్నా లేకున్నా ఐదేండ్లు భరించాలె. కాబట్టి ఓటేసేటప్పుడు అభ్యర్థుల గుణగణాలను చూడాలె. ఆ అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్రను పరిశీలించాలె. ఏ పార్టీ చరిత్ర ఏంది..? తెలుసుకుని ఓటేయాలని సీఎం చెప్పారు. 'బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ కోసం పుట్టింది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రజల బాగుకోసం పుట్టింది. 15 ఏండ్లు ఉద్యమం చేసి తెలంగాణను సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఉన్న తెలంగాణను ఊడగొట్టింది. పొత్తు పెట్టుకుంటే తెలంగాణ ఇస్తమని 2004ల టీఆర్‌ఎస్‌తోటి పొత్తుపెట్టుకుంది. ఎన్నికల్లో గెలిచినంక మాట తప్పింది. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని గట్టిగ కొట్లాడినంక ఆఖరికి దిగొచ్చి తెలంగాణ ఇచ్చింది. ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర. కానీ బీఆర్‌ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చినం. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టినం. ఇవన్నీ మీకు తెలిసినవే' అని సీఎం అన్నారు. 'రైతుల సంక్షేమం కోసం కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకున్నది. మీ దగ్గర మూసీ ప్రాజెక్టు ఉంది. గతంలో నీటి తీరువాను వసూలు చేసేటోళ్లు. మేం దాన్ని రద్దు చేసినం. 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నం. రైతుబంధు ఇస్తున్నం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే రైతుబీమా ఇస్తున్నం. 7,500 కొనుగోలు కేంద్రాలు పెట్టి మీరు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటున్నది. ఇవన్నీ మీ కళ్లముందు

3వ పేజీలో...

# అయోధ్య వేళ మరో దీపావళి

తెలంగాణలో గెలిస్తే ఉచిత అయోధ్య దర్శన్

జగిత్యాల, జనగామ సభల్లో అమిత్ షా ప్రచారం



జనగామ/జగిత్యాల, నవంబర్ 20 (సమ సమాజం)ః తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే డిసెంబర్ 3న మరోసారి దీపావళి జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. జనవరిలో అయోధ్య రామ మందిరం ప్రారంభం అయ్యే సమయంలో మూడోసారి దీపావళి వస్తుందని అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన బహిరంగ సభకు అమిత్ షా హాజరై మాట్లాడారు. అంతకుముందు జనగామ జిల్లా కేంద్రంలో కూడా అమిత్ షా మాట్లాడారు. స్థానిక ప్రెస్టన్ మైదానంలో జరిగిన సభలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో అమిత్ షా మాట్లాడుతూ.. అసదుద్దీన్ ఓవైసీ, ఇతర నాయకులకు భయపడి కేసీఆర్ సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని విస్మరించారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి చూపిస్తామని చెప్పారు. బైరాన్ పల్లిలో రజాకార్ల చేతిలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. అక్కడ అమరుల కోసం స్మారక స్థూపాన్ని నిర్మిస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్

4వ పేజీలో...

# మరోసారి తెరపైకి దిల్లీ లిక్కర్ స్కామ్

అరెస్టు చట్టబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకు అభిషేక్ బోయినపల్లి



హైదరాబాద్, నవంబర్ 20 (సమ సమాజం)ః దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్లీ మద్యం కుంభకోణం కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న అభిషేక్? బోయినపల్లి తన అరెస్టు చట్టబద్ధతను సవాల్? చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పీఎంఎల్?ఏ సెక్షన్? 19ను పరిగణనలోకి తీసుకోకుండా తనను అరెస్ట్? చేశారంటూ పిటిషన్?లో పేర్కొన్నారు. అభిషేక్? లేవనెత్తిన అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలంటూ సర్వోన్నత న్యాయస్థానం

3వ పేజీలో...

# అధికారంలోకి రాగానే కేసీఆర్ సర్కార్ అవినీతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపిస్తాం



కిషన్‌రెడ్డి

హైదరాబాద్,నవంబర్20(సమ సమాజం)ః అధికారంలోకి రాగానే కేసీఆర్ సర్కార్ అవినీతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపిస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రానున్న వారం రోజుల్లో ప్రధాని మోదీ ఆరు సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ ప్రజల చేతిలోకి చిప్ప వస్తుందని అన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అవినీతికి మూల్యం తప్పదని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ, ఉప ఎన్నికల్లో డిపాజిట్ రాని కాంగ్రెస్‌కు బీజేపీని విమర్శించే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అన్ని రకాల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఫీజులపై నియంత్రణ తీసుకొస్తాంమని... విద్య, వైద్య రంగాన్ని తీర్చి దిద్దుతామన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజల నెత్తిమీద భస్మాసుర హస్తమంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మేధావులు, కవులు, కళాకారులు అలోచన చేయాలన్నారు. రైతులు సహా.. అన్ని వర్గాల నుంచి బీజేపీ మ్యానిఫెస్టోకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. బీసీ, ఎస్సీలు బీజేపీ వెంట పూర్తిస్థాయిలో నడవబోతున్నారన్నారు. రైతుబంధును కొనసాగిస్తామని.. వరి పంటకు రూ.3,100 కనీస మద్దతు ధర ఇస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్ల కంటే ఎక్కువ అవసరం ఉండదని తెలిపారు. అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్ళ పట్టాలు ఇస్తామని.. దేశవాళీ ఆవులను రైతులకు ఇస్తామన్నారు. నాలుగు శాతం మతపరమైన రిజర్వేషన్లను ఎత్తేసి హైకోర్టు తీర్పును అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీవి ఆచరణ సాధ్యం కాని హామీలన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలకే దిక్కు లేదు. ఆరు గ్యారంటీలకు దిక్కు ఉంటుందా అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ ప్రభుత్వానికి షాకిచ్చిన ఈసీ

రైతుబంధు, ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, రైతు రుణమాఫీకి అనుమతించం

రాష్ట్ర ప్రభుత్వ వినతిని తిరస్కరించిన ఈసీ




హైదరాబాద్,నవంబర్20(సమ సమాజం)ః తెలంగాణలో ఎన్నికలు హీటు పుట్టిస్తున్నాయి. ఎన్నికలకు పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారంలో నిమగ్నమయ్యాయి. అయితే.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంది. దీంతో రాష్ట్రంలో అమలు కావాల్సిన సంక్షేమ పథకాలు అమలు నిలిచిపోయింది. దీంతో లబ్దిదారుల్లో ఆందోళన నెలకొంది. అయితే.. లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కానీ.. దానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ అనుమతించలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతుబంధు, ప్రభుత్వ ఉద్యోగుల డీఏల విడుదల, రైతు రుణమాఫీల కోసం

3వ పేజీలో...

# కెసిఆర్ అహంకారానికి..ప్రజల ఆత్మగౌరవానికి మధ్య పోరు

## ఓటమి భయంతోనే కాంగ్రెస్‌పై పదేపదే విమర్శలు

- తెలంగాణలో రెండుసార్లు కెసిఆర్‌కే అధికారం ఇచ్చారు
- కాంగ్రెస్ ఈ పదేళ్లో అధికారంలో లేనే లేదు
- కాంగ్రెస్‌కు గతంలో అధికారం ఇచ్చారనే వాదనే తప్పు
- యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఆదుకుంటాం
- ప్రత్యేక ఇంటర్వ్యూలో పిసిసి చీఫ్ రేవంత్ వెల్లడి
- .కెసిఆర్ దొరహంకారాన్ని తరిమి కొట్టండి
- తెలంగాణలో ఇందిరమ్మరాజ్యం తెద్దాం
- పరకాల సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు
- ఆత్మహత్యలు, నిరుద్యోగంలో తెలంగాణ నంబర్ వన్
- తాగిబోతుల అడ్డాగా మార్చిన ఘనుడు కెసిఆర్
- ప్రజలు కోరుకున్న తెలంగాణ ఇదేనా?
- నర్సాపూర్ సభలో రేవంత్ విమర్శలు



హైదరాబాద్,నవంబరు 20(సమ సమాజం)ః ఈ ఎన్నికలకు తెలంగాణ ఆత్మగౌరవానికి, కెసిఆర్ అహంకారానికి జరుగుతున్న పోరాటమని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కెసిఆర్‌కు రెండుసార్లు అధికారం కట్టబెడితే దొరహంకారంతో కెసిఆర్ తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కారని, కుటుంబ పాలనకు తెరతీసారని అన్నారు. కాంగ్రెస్‌కు ఎన్నోసార్లు అవకావం ఇచ్చినా.ఏమీ చేయలేకపోయిందన్న కెసిఆర్ ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఎన్నికల సందర్భంగా ఆయన ఆర్ఎన్ఎ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కెసిఆర్ తీరును ఎండగట్టారు. కెసిఆర్‌కు మాత్రమే ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారని, కాంగ్రెస్ ఎక్కడా ప్రత్యేక తెలంగాణలో గెలవలేదన్నారు. సోనియా తెలంగాణ ఇవ్వకుంటే కెసిఆర్ కుటుంబం ఎక్కడ ఉండేదని అన్నారు. ఎన్నికల సభల్లో కేసీఆర్ చేస్తున్న ఆరోపణలు చూస్తుంటే కాంగ్రెస్ విజయం ఖాయమైందని అన్నారు. కాంగ్రెస్ లక్ష్యంగా వారు చేస్తున్న ఆరోపణలు చూస్తుంటే ఓటమి భయం పట్టుకుందని ప్రజలు గుర్తించారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి 80 నుంచి 85 సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని ధీమా వ్యక్తం చేశారు. 'హంగ్ ఏర్పడి సంకీర్ణ ప్రభుత్వం వస్తుందన్న చర్చను బీజేపీ, బీఆర్‌ఎస్ లేవదీస్తున్నాయని ఇదంతా వారి ఓటమిని సూచిస్తోందని అన్నారు. ఏ సర్వేలు చూసినా కాంగ్రె÷-సకు 40 నుంచి 45 శాతం మధ్యలో ఓట్లు

4వ పేజీలో...

# సాగర్ ఎడమ కాలువలో ఊడిపోయిన ఎస్కేప్ గేటు



సూర్యాపేట, నవంబర్ 20 (సమ సమాజం): సూర్యాపేట జిల్లా మునగాల సమీపంలో సాగర్ ఎడమ కాలువ ఎస్కేప్ గేటు ఊడిపోయింది. కాలువ కోతకు గురవడంతో పంట పొలాలు నీటమునిగాయి. అప్రమత్తమైన అధికారులు ఎడమ కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు. కాగా, పోలేనిగూడెం, బేతవోలు తదితర గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లోకి నీరు చేరింది. రెగ్యులేటింగ్ గేటు తుప్పుపట్టి ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ.. ఖమ్మంలోని పాలేరు చెరువు నింపేందుకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు అధికారులు నీటిని విడుదల చేశారని రైతులు ఆరోపించారు. అందువల్లే ఈ ఘటన చోటుచేసుకున్నదని చెప్పారు.

# విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం !



విశాఖపట్నం, నవంబర్ 20 (సమ సమాజం):విశాఖలోని ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం రాత్రి అగ్నిప్రమా దం జరిగింది. ఓ బోటులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న అగ్నిమా పక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేశారు. ఈ అగ్నిప్రమాదంలో 40కి పైగా బోట్లు కాలిపోయాయని స్థానికులు చెబుతున్నారు. బోట్లలో నిద్రిస్తున్న వారు మంటల్లో చిక్కుకుని ఉన్నారే మో అని కార్మికులు తొలుత అనుమానించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# విస్కీ బాటిల్ రూ.22 కోట్లు



లండన్ , నవంబర్ 20 (సమ సమాజం): ప్రముఖ అంతర్జాతీయ వేలం సంస్థ సోత్‌బీ లండన్‌లో నిర్వ హించిన వేలంలో మెకలాన్ కంపెనీ తయారు చేసిన 97 ఏళ్ల నాటి సింగిల్ మాల్ట్ విస్కీ రూ.22 కోట్లకు అమ్ముడుపోయి రికార్డు సృష్టించింది. 2019లో ఇదే కంపెనీ తయారు చేసిన విస్కీ రూ.15 కోట్లకు అమ్ముడుపోయింది. ఈ నెల 18న జరిగిన వేలంలో విస్కీ బాటిల్ ధర రూ.12 కోట్లు పలుకు తుందని నిపుణులు అంచనా వేశారు. కానీ అనూహ్యంగా రూ. 22 కోట్లు పలికి అందరినీ ఆశ్చ ర్యానికి గురిచేసింది. మెకలాన్ కంపెనీ 1926లో ఈ విస్కీని తయారు చేసి.. 60 ఏళ్లు నిలవ చేసింది. దానిని 1986లో 40 బాటిళ్లలో నింపింది. కానీ ఈ కంపెనీ వీటన్నింటిని అమ్మకానికి ఉంచలేదు. కొన్నింటిని మెకలాన్ కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంచింది.

# శ్రీశైలం మల్లన్నకు పోటెత్తిన భక్తులు



శ్రీశైలం,నవంబర్ 20 (సమ సమాజం): శ్రీశైలం మల్లన్న ఆలయం కార్తీక మాసం శోభను సంతరించుకుంది. మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న సన్నిధికి తరలివచ్చారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి భక్తులు భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్నానఘాట్లు, ఆలయం ఎదుట గంగాధర మండపం, ఆలయ ఉత్తర మాఢవీధుల్లో కార్తిక దీపారాధన చేశారు. ఇక రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రం వేములవాడకు భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించారు. అదేవిధంగా నగరంలోని శివాలయాల్లో భక్తులు కార్తిక దీపారాధన చేశారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై తగ్గిన ఆసక్తి



కీవ్, నవంబర్ 20 (సమ సమాజం): రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపట్ల ప్రపంచం నిరాసక్తిని ప్రదర్శిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల అంగీకరించారు. ఈ యుద్ధం తన జీవితాంతం కొనసాగు తుందని, అది చికిత్సే లేని రోగంలా తయారైందని ఉక్రెయిన్ వాసలు నిస్పృహతో చెబుతున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన మొదట్లో ఆన్‌లైన్‌లో విరాళాలు వెల్లువెత్తాయి. ఉక్రెయిన్ ఆయుధాలు కొనడానికి ఈ నిధులు ఎంతో అక్కరకొచ్చాయి. యుద్ధం ఎడతెగకుండా సాగడంతో క్రమంగా విరాళాలు తగ్గుతూ వస్తున్నాయి. ఇంతలో ఇజ్రాయెల్, హమాస్ పోరు విరుచుకుపడటంతో ప్రపంచం దృష్టి అటు మళ్లి ఉక్రెయిన్ యుద్ధానికి జనం మదిలో ప్రాధాన్యం తగ్గుతూ నిధుల ప్రవా హమూ తగ్గిపోయింది. ఇప్పుడు విదేశాల నుంచి వస్తున్న విరాళాలకన్నా స్వదేశంలో సేకరిస్తున్న నిధులే ఎక్కువయ్యాయి. ఉక్రెయిన్ నుంచి రష్యాను తరిమేస్తామంటూ ఈ ఏడాది జూన్‌లో మొదలుపెట్టిన ఎదురుదాడి నత్తనడకగా సాగుతోంది. ఆక్రమిత స్థలాల నుంచి రష్యన్లను పారదోలడంలో ఉక్రెయిన్ విఫలమైంది. తాము అధికారంలోకి వస్తే ఉక్రెయిన్‌కు సాయానికి స్వస్తి చెబుతామని ప్ర తిపక్ష రిపబ్లికన్లు బాహాటంగానే చెబుతున్నందున అమెరికా సహాయం అనిశ్చితిలో పడింది. ఇజ్రా యెల్, హమాస్ పోరుపై దృష్టి కేంద్రీకరిస్తున్న అమెరికా తాను ఉక్రెయిన్‌కు అదనపు నిధులను ఇ వ్వలేనని ప్రకటించింది. ఈయూ లోనూ రాజకీయ విభేదాలు తలెత్తడంతో ఉక్రెయిన్‌కు గతంలో హామీ ఇచ్చిన మేరకు ఆయుధాలను సరఫరా చేయడం లేదు. ఈయూ దృష్టి ఇప్పుడు గాజాపైకి మళ్లింది. తటస్త దేశంగా మారుతున్న మాల్దీవులు మాలే, నవంబర్ 20 (ఆర్‌ఎన్‌ఎ): ముందు అనుకున్నట్టే.. తమ దేశంలోని భారతదేశ సైనికుల్ని ఉపసంహరించుకో వాలని మాల్దీవుల నూతన అధ్యక్షుడు మహమ్మద్ ముయిజు కోరారు. భారత ప్రభుత్వం తరఫున కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో జరిగిన మర్యాదపూర్వకంగా భేటీలో ఈ విష యం తెలిపారు. భారత అనుకూల వైఖరి నుంచి బయటకు వచ్చ తటస్త విధానం అనుసరించేందుకే ఆయన ఈ ప్రకటన చేశారు. భారత్‌తో స్నేహపూరితంగా ఉన్న ఇబ్రహీం మహమ్మద్ సొలిహ్ ప్రస్తు త ఎన్నికల్లో ఓడిపోవటంతో మాల్దీవుల వైఖరి మారింది. 2013-18 మధ్య మాల్దీవుల అధ్యక్షునిగా ఉంటూ చైనాతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన అబ్దుల్లా యమీన్‌కు ముయిజు సన్నిహితు డు. ఆసియాలో అతి పెద్ద దేశాలైన చైనా, భారత్‌ల మధ్య వివాదాలను దృష్టిలో పెట్టుకుని ఆయన తమది చిన్న దేశమనీ, పొరుగువారితో శత్రుత్వాన్ని పెట్టుకోలేమని తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పష్టంచేశారు. దౌత్యరంగంలో తలపండిన వ్యక్తిగా ఆయన ఈ మాట అన్నారేమోననిపిస్తోంది. ప్రపంచంలో ఏప్రాంతంలో చూసినా పెద్ద దేశాల మధ్య ఘర్షణ లో చిన్నదేశాలు నలిగి పోతున్నాయి. ఆయుధాలు, చమురు సరఫరాల పేరిట చిన్న దేశాలను లొం గ దీసుకోవాలని పెద్దదేశాలు ప్రయ త్నిస్తున్నాయి. భారత్ అలాంటిది కాదని తెలుసున్నా, తమ దే శం తటస్థ వైఖరిని అనుసరిస్తుందని చాటడానికి భారత సైనికులను పంపివేస్తామన్న ప్రకటన చేశారు. ఆ ప్రకటనతో మాల్దీవులు చైనా పంచన చేరబోతోందన్న కథనాలు వెలువడ్డాయి. పైగా, ఆసియాలో చిన్న దేశాలను ఏదో ప్రయోజనాలను ఆశపెట్టి తన వైపు తిప్పుకోవడానికి చైనా ప్రయత్నస్తోంది. ఇందుకు ఉదాహరణలుగా శ్రీలంక, నేపాల్, భూటాన్‌లకు గాలం వేయడానికి చైనా చేస్తున్న ప్రయ త్నాలను గురించి చెప్పవచ్చు. తమ దేశం నుంచి భారత్ దళాలను పంపివేసి చైనీస్ దళాలను ఆ యన అనుమతిస్తారన్న కథనాలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో భారత్‌తో శత్రుత్వం ఏర్పడు తుందేమోన్న బెదురు ఆయనలో కలిగి ఉండవచ్చు. అది సహజం కూడా. భారత్ నుంచి మాల్దివులు అనేక ప్రయోజనాలను పొందుతోంది. మధ్య ఆసియా నుంచి తూర్పు ఆసియాకు వెళ్ళే కీలక మైన సముద్ర మార్గం మాల్దీవులకు సమీపంలోనే ఉంది. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమాన వ్యవస్థలు మాల్దిటవులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, మాల్దీవులకు చైనా నుంచి కన్నా భారత్ నుంచే ఎక్కువ సాయం అందుతోంది. ఇందు లో సాంకేతిక సాయం చాలా విలువైనది. ఆ విషయం మహ్మద్ మయిజ్జుకి తెలుసు. అందుకే, భా రత్ తమను దూరంగా పెడుతుందేమోనన్న వెరపుతో ఈ తాజా ప్రకటన చేసి ఉంటారు. అంతే కాక, చైనా మిత్ర దేశంగా ముద్ర వేయించుకోవడానికి ఇష్టపడదు. ప్రస్తుతపరిస్థితుల్లో చైనాకు దూరంగా ఉండటమే మంచిదన్న అభిప్రాయం ఆసియా దేశాల్లో స్థిరపడుతోంది. మాల్దీవుల్లో భారత సిబ్బంది ప్రస్తుతం 75 మంది వరకూ విధులను నిర్వహిస్తున్నారు. మాల్దివులకు మాత్రమే కాకుండా, చిన్న దే శాలన్నింటికీ భారత్ మౌలిక సదుపాయాల కల్పనలో తోడ్పడుతోంది. ఆధునిక కాలంలో మౌలిక స దుపాయాల ప్రాధాన్యం బాగా పెరిగింది. ముఖ్యంగా, రేవులు, రహదారుల నిర్మాణాలలో భారత్ సహాయ, సహకారాలను చిన్నదేశాలు ఆశిస్తున్నాయి. చిన్నదేశాల అవసరాలు, ఆకాంక్షలను కనిపెట్టి వాటికి గోరంత సాయం అందించి కొండంత ప్రతిఫలాన్ని పొందాలని చైనా చూస్తోంది. ఈ విషయం తెలియకనే శ్రీలంక చైనా ఉచ్చులో పడింది. దాని నుంచి బయట పడటానికి ఇప్పుడు నానా తంటా లు పడుతోంది. శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాజ పక్స నిర్వాకం వల్ల చైనా వలలో పడింది. దాని నుం చి బయటపడేందుకు ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే తీవ్రంగా కృషి చేస్తున్నారు. అలాగే, నేపాల్‌లో పూర్వపు ప్రధాని కేపీ శర్మ ఓలి ప్రదర్శించిన అత్యుత్సాహంవల్ల చైనాకి బాగా దగ్గర య్యింది. ప్రస్తుత ప్రధాని పుష్పకమల్ అలియాస్ ప్రచండ తమ దేశం తటస్థ దేశమనిపించు కోవడా నికి నానా తంటాలు పడు తున్నారు. ఇటీవల భూటాన్‌ని కూడా వలలో వేసుకోవ డానికి చైనా ప్రయ త్నాలు ప్రారంభించింది. భారత్‌తో సన్నిహితంగా ఉన్న ఈ దేశాలన్నింటినీ తన వలలో వేసుకోవడా నికి చైనా తీవ్ర యత్నాలు సాగిస్తోంది. ఈ నేపథ్యంలో మాల్దివుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మయి జ్జుని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ విషయాన్ని గ్రహించడం వల్లనే ఆయన తమ దేశానికి భారత్, చైనాలు సమానమేనన్న ప్రకటన చేయాల్సి వచ్చింది. ఆగ్నేయాసియా దేశాలతో నూ, జపాన్‌తోనూ ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా భారత్ పలుకుబడి పెరిగింది. చనాకి వ్యతిరేకంగా ఏర్పడిన క్వాడ్ కూటమి వల్ల కూడా భారత్‌పై ఆధారపడే దేశాల సంఖ్య పెరిగింది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే మహ్మద్ మయిజ్జు భారత్‌కి ఆగ్రహం కలిగించరాదని తాజా ఇంటర్వ్యూలో ఈ ప్రకటన చేసి ఉంటారు.

# కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలు

## కాంగ్రెస్ మేకపోతు గాంభీర్యం.. బిజెపి ఓటు బ్యాంకే లేదు

### మంత్రి హరీశ్‌రావు



మెదక్, నవంబర్ 20 (సమ సమాజం): కాంగ్రెస్, బీజేపీలు రెండూ తోడు దొంగలని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ప్రజలను ఓట్లడిగే హక్కు వారికి లేదన్నారు. బీజేపీ ప్రజలకు ఏమన్నా ఇచ్చిందంటే అది జీఎస్టీనేనని చెప్పారు. ఈ నెల 26న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను దుబ్బాకలో జరుగనున్నది. ఈనేపథ్యంలో సభా ఏర్పాట్లను మంత్రి హరీశ్ రావు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. సొంత పార్టీ నాయకులకే బీజేపీపై నమ్మకం లేదని, మరి ప్రజలకెలా విశ్వాసముంటుందని ప్రశ్నించారు. వారు చెప్పే మాటలన్నీ నీటిమీద రాతలేనని విమర్శించారు. బీజేపీ మ్యానిఫెస్టో ఒక అబద్ధమని విమర్శించారు. గత ఎన్నికల్లో బీజేపీ గెలిచింది ఒక్క సీటేనని, ఈసారి డకౌటో లేదా ఒకటి రెండుకు సీట్లు గెలిచేది లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటుచేస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ప్రజల ఆకాంక్షలను ఏవిధంగా నెరవేస్తుందని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టేలా, మోసం చేసేలా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రజలకు కూడా ఒక స్పష్టత వచ్చిందని, అభివృద్ధి కావాలంటే కేసీఆర్ రావాలన్నారు. 24 గంటల కరెంటు కావాలన్నా, కాళేశ్వరం నీళ్లు రావాలన్నా కేసీఆర్ రావాలంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు బీజేపీ ఏమన్నా ఇచ్చిందంటే అది జీఎస్టీనేని విమర్శించారు. చేనేత కార్మికులపై జీఎస్టీ వేసిందని, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పేద ప్రజలకు అన్యాయం చేసే పార్టీ బీజేపీ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. హ్యాండ్లూం బోర్డును రద్దుచేసిందెవరు, బీడీ కార్మికులు, నేతన్నల నడ్డి విరిచిందెవరని ప్రశ్నించారు. బీడీ కట్టలపై జీఎస్పీ వేసి కార్మికుల పొట్టమీద కొట్టిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు బీడీ కార్మికులకు అన్యాయం చేశాయని వెల్లడించారు. బీడీ కట్టలపై పుర్రెగుర్తు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి, జీఎస్టీ వేసిన బీజేపీకి బీడీ కార్మికులను ఓట్లడిగే నైతిక హక్కులేదన్నారు. రెండు పార్టీలు బీడీ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశాయని పేర్కొన్నారు. కానీ నెలనెలా రూ.2 వేల పెన్షన్ ఇచ్చి సీఎం కేసీఆర్ వారిని కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే బీడీ కార్మికుల పెన్షన్ రూ.5 వేలకుపెంచుకోబోతున్నామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేశారని తెలిపారు.

# ఖమ్మంలో పదికి పది కాంగ్రెస్ గెలవడం ఖాయం : రేణుకాచౌదరి



ఖమ్మం, నవంబర్ 20 (సమ సమాజం): ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు అడ్డు పడ్డా పదికి పది కాంగ్రెస్ గెలుస్తుందని మాజీ ఎంపీ రేణుకా చౌదరి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. "సీఎం పదవిని చాలా మంది ఆశిస్తారు... గెలిచి వచ్చిన వారి హక్కు ... హై కామాండ్ నిర్ణయం. కర్ణాటకలో డీకే శివరాం సీఎం అనుకున్నారు.... కానీ సిద్ద రామయ్య సీఎం అయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యేంత సీట్లు కాంగ్రెస్‌కు వస్తాయి" అని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లతో నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారన్నారు. 18 ఏళ్ళ యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ అని అన్నారు. బీఆర్ఎస కొత్త సినిమాను ప్రజలు నమ్మరని.. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. "నన్ను ఆంధ్రాకు ఆహ్వానించారు... సంతోషం అనిపించింది" అని అన్నారు. ఓట్లకు డబ్బులు పంచి గెలుద్దాం అనుకునే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. అసమర్ధ ప్రభుత్వాలు... ప్రజలను హింసించారని... మైనారిటీలు కాంగ్రెస్ వెంట ఉన్నారని మాజీ ఎంపీ అన్నారు. ఎంఐఎంకి మైనారిటీలు దూరం అయ్యారని.. మహ్మద్ అజారుద్దీన్ ప్రచారంలో పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. కడుతుండంగానే డబుల్ బెడ్ రూం ఇళ్ళు కూలిపోతున్నాయని మండిపడ్డారు. లక్షలాది మంది ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళు కట్టించామని గుర్తుచేశారు. మహారాష్ట్ర పోయి సీఎం కేసీఆర్ రైతు బంధు అంటే నవ్వు వస్తుందన్నారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర టీఆర్ఎస్ ది అని విమర్శించారు. భవిష్యత్తు ఉండాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కేటీఆం ఐటీ కింగ్ అంటా... వాస్తవాలను మరిచిపోవద్దన్నారు. ఓటు సామాన్యుడికి బ్రహ్మాస్త్రమన్నారు. సంభాని, ఎడవల్లి కృష్ణ పార్టీ మారటం బాధ కలిగించిందన్నారు. కమ్యూనిస్టులతో పొత్తులపై భట్టి విక్రమార్క చర్చలు జరిపారని.. భవిష్యత్తులో మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం బాధాకరమన్నారు. టీడీపీ పోటీ చేయకపోవడం... మద్దతు ప్రకటించటం... సీపీఐ కూడా మద్దతు ప్రకటించటం సంతోషమని రేణకా చౌదరి పేర్కొన్నారు.

# ఎన్నికల సమయంలో డ్రామాలు ఆడే నాయకులను నమ్మొద్దు గంగుల



కరీంనగర్,నవంబర్ 20 (సమ సమాజం): ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పి హాస్పిటల్ డ్రామాలు ఆడే డ్రామా ఆర్టిస్ట్ బండి సంజయ్ అని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్, ఎలబోతారం గ్రామల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, ఒగ్గు కళాకారుల నృత్యాల మధ్య గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేయమని ఎంపీగా గెలిపిస్తే నాలుగున్నరేళ్లు పత్తా లేకుండా పోయి..అక్రమంగా సంపాదించిన డబ్బు సంచులతో ఓట్లు కొనుగోలు చేసేందుకు వస్తున్నాడని ఆరోపించారు. ఎంపీగా టికెట్ ఇవ్వమని చెప్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి ఒక్క ఓటుకు ఇరవై వేలు సెల్ ఫోన్ ఇస్తానని వస్తున్నాడని ..ఆయన ఇచ్చే డబ్బులు తీసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాలుగున్నరేండ్లుగా ఎంపీగా సంజయ్ ఏం అభివృద్ధి చేశాడో గ్రామాల్లో మహిళలు నిలదీయాలని పిలుపునిచ్చారు. యాభై ఏళ్ల దరిద్రానికి కారణం ఈ బీజేపీ కాంగ్రెస్ లేనని..యాభై ఏళ్ల దరిద్రం కోరుకుందామా..పదేళ్ల కేసీఆర్ అభివృద్ధి కోరుకుందామా ఆలోచించుకోవాలన్నారు. పచ్చని తెలంగాణ పై ఆంధ్రోళ్ల కన్ను పడిందని, మరోసారి తెలంగాణపై ఆధిపత్యం కోసం కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందన్నారు.

# కొనసాగుతున్న బిఆర్ఎస్‌లోకి వలసలు

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు



సూర్యాపేట,నవంబర్ 20 (సమ సమాజం): ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జాతర కొనసాగుతుంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధికి మద్దతు తెలుపుతూ, స్వలాభం కోసం చేస్తున్న నీచ రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ , బీఎస్పీలను వీడి ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా గాంధీనగర్ ఎస్సీ కాలనీకి చెందిన శ్రీకాంత్, రుత్విక్ యాకోబు, విజయ్ మధు అనిల్ తో పాటు పెద్ద సంఖ్యలో అంబేద్కర్ యూత్ సభ్యులు మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు అనంతల శ్రీనివాస్ గౌడ్ ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 31 వ వార్డు నుంచి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రాపర్తి నాగరాజుతో పాటు 83 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి మంత్రి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధికి ఆకర్శితులై, తనకు మద్దతుగా పార్టీలో వారికి వచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. సూర్యాపేటను దేశంలోనే నెంబర్ వన్‌గ తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, జరుగుతున్న అభివృద్ధి యజ్ఞంలో పార్టీలకతీతంగా ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దిలీప్ రెడ్డి, రఫీ, జనార్దన్, అనంతల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# రెండు చోట్ల పోటీ ముచ్చట....



హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం): .తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలో ఈసారి మూడు ప్రధాన పార్టీ ల నుంచి ముగ్గురు కీలక అభ్యర్థులు రెండేసి నియోజకవర్గాలలో పోటీ పడుతున్న విషయం తెలిసిం దే. పాలక బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ తన సిటింగ్ స్థానం గజ్వేల్‌తో పాటు కామారెడ్డి ని యోజకవర్గంలోనూ ఈసారి పోటీ చేస్తున్నారు. పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి కామారెడ్డిలో కేసీఆర్ పై పోటీ చేస్తున్నారు. దాంతోపాటు గత ఎన్నికలలో తాను ఓటమి పాలైన కొడంగల్ నుంచి మరోసా రి బరిలో నిలిచారు. బీజేపీకి చెందిన బీసీ నేత ఈటల రాజేందర్ తన సిటింగ్ స్థానం హుజూరాబా ద్‌లో పోటీ చేస్తుండడంతో పాటు గజ్వేల్‌లో కేసీఆర్‌పై పోటీ చేస్తున్నారు. ఈ ముగ్గురు నేతలూ తమ రాజకీయ జీవితంలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఒకేసారి పోటీ చేయడం ఇదే తొలిసా రి. కేసీఆర్ 2014 ఎన్నికలలో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసినప్పటికీ అందులో ఒకటి అ సెంబ్లీ నియోజకవర్గం, రెండోది పార్లమెంట్ నియోజకవర్గం. ఆ ఎన్నికలలో కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ స్థానంతో పాటు మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బరిలో దిగి రెండు చోట్లా విజయం సాధించా రు. తెలుగు రాష్ట్రాలలో ఇంతకుముందు పవన్ కల్యాణ్, చిరంజీవి, ఎన్టీఆర్, పీవీ నరసింహారావు కూ డా రెండేసి నియోజకవర్గాల నుంచి పోటీ పడ్డారు. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో పవన్ క ల్యాణ్ గాజువాక, భీమవరంల నుంచి పోటీ పడ్డారు. అయితే, రెండు చోట్లా ఆయనకు ఓటమే ఎదు రైంది. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టి ఎన్నికలలో పోటీ చేసినప్పుడు పాలకొల్లు, తిరుపతి నియో జకవర్గాల నుంచి బరిలో నిలిచారు. అయితే, తిరుపతిలో విజయం సాధించిన ఆయన పాలకొల్లులో ఓడిపోయారు.ఎన్టీఆర్ 1985లో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుంచి పోటీ చేయాలన్న ఉద్దేశంతో కోస్తాలోని గుడివాడ, రాయలసీమలోని హిందూపురం, తెలంగాణలోని నల్లగొండ అసెంబ్లీ స్థానాల కు పోటీ చేశారు. మూడు చోట్లా గెలిచిన ఆయన నల్లగొండ గుడివాడ స్థానాలను వదులుకుని హిం దూపురానికి ప్రాతినిధ్యం వహించారు. ఆ తరువాత 1989 ఎన్నికలలో ఆయన రెండు స్థానాల నుం చి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో అనంతపురం జిల్లాలోని హిందూపురం, మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తిలలో ఎన్టీఆర్ పోటీ చేశారు. కానీ, కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన చిత్తరంజన్ దాస్ చేతిలో ఎన్టీఆర్ ఓడిపోయారు.కమ్యూనిస్ట్ నాయకుడు రావి నారాయణరెడ్డి 1952 ఎన్నికల్లో నల్గొండ లోక్‌స భ, భువనగిరి శాసనసభ స్థానానికి పోటీ చేశారు. రెండు చోట్లా గెలిచిన ఆయన అసెంబ్లీ స్థానాన్ని వదులుకుని నల్గొండ లోక్‌సభ స్థానంలో కొనసాగారు. అదే ఎన్నికల్లో మరో కమ్యూనిస్ట్ నాయకుడు పెండ్యాల రాఘవరావు ఏకంగా మూడు స్థానాల నుంచి పోటీ చేసి మూడుచోట్లా గెలిచారు. వరంగ ల్ లోకసభ స్థానంతో పాటు హన్మకొండ, వర్ధన్నపేట శాసనసభా స్థానాలకు పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన అన్ని చోట్లా విజయం సాధించారు. వరంగల్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కా ళోజీ నారాయణపై ఆయన గెలిచారు. అసెంబ్లీ స్థానాలను వదులుకుని వరంగల్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు.తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆరే కాదు గతంలో వేర్వేరు రాష్ట్రాల సీఎంలు ఇలా రెండేసి నియోజకవర్గాల నుంచి పోటీచేసిన సందర్భాలున్నాయి. కర్ణాటక ప్రస్తుత ముఖ్యమం త్రి సిద్ధరామయ్య, మాజీ సీఎం కుమారస్వామి రెండేసి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేశా రు. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో సిద్ధ రామయ్య బాదామి, చాముండేశ్వరి నియోజకవర్గాల నుంచి పోటీచేశారు. అందులో బాదామిలో విజయం సాధించి, చాముండేశ్వరిలో ఓటమి పాలయ్యా రు.కుమారస్వామి ఆ ఎన్నికలలో చెన్నపట్న, రామనగర నియోజకవర్గాల నుంచి పోటీచేశారు. రెం డు చోట్లా గెలిచిన ఆయన రామనగర స్థానాన్ని వదులుకుని చెన్నపట్నకు ప్రాతినిధ్యం వహించారు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కూడా 2019లో ఆ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో రెం డు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 1991లో ప్రధాని పదవి చేపట్టిన పీవీ నరసింహారావు అప్పటికి పార్లమెంటు సభ్యుడిగా లేరు. దీంతో కాంగ్రెస్ పార్టీ నంద్యాలలో తమ పార్టీ నుంచి గెలిచిన గంగుల ప్రతాపరెడ్డితో రాజీనామా చేయించి ఉప ఎన్నికలలో పీవీని పోటీ చేయిం చింది. ఉప ఎన్నికలలో గెలిచిన పీవీ ఆ తరువాత 1996 ఎన్నికలలో నంద్యాలతో పాటు ఒడిశాలోని బరంపురం లోక్‌సభ సీటు నుంచి కూడా పోటీ చేశారు. రెండు చోట్లా గెలిచిన ఆయన నంద్యాలను విడిచిపెట్టి బరంపురానికి ప్రాతినిధ్యం వహించారు. వీరే కాదు.. లోక్‌సభ విషయానికొస్తే ప్రధాని న రేంద్ర మోడీ, రాహుల్ గాంధీ, అటల్ బిహారీ వాజపేయీ, ఎల్‌కే అద్వాణీ, సోనియా గాంధీ, ఇంది రాగాంధీ, ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్ వంటి అనేక మంది నేతలు ఒకే ఎన్నికలలో రెండేసి స్థానాల నుంచి బరిలో నిలిచారు. వీరిలో మోదీ, రాహుల్, సోనియా, అద్వాణీ, ఇందిర, ములాయంలు పోటీ చేసిన రెండు చోట్లా విజయం సాధించారు. లాలూ ఒక చోట గెలిచి మరోచోట ఓడిపోయారు. వాజపేయీ మూడు చోట్ల పోటీ చేయగా ఒక స్థానంలో గెలిచి రెండు స్థానాలలో ఓడిపోయారు.

## కెసిఆర్ మళ్లీ సిఎం అయితే అంతే సంగతులు బండి సంజయ్



కరీంనగర్,నవంబర్20(సమ సమాజం): సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్‌పై బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “వాళ్లది కబ్జాల ఆరాటం....నాది పేదల పోరాటం. ఎటువైపు ఉంటారో మీరే తేల్చుకోండి” అని అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అబద్దాలు, మోసాలు, భూకబ్జాల్లో గంగుల కమలాకర్ నెంబర్ వన్ అని ఆరోపించారు. బియ్యం టెండర్లలో గంగుల రూ.1300 కోట్ల గోల్ మాల్ చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఇంట్లో ఐదుగురికి పదవులున్నయ్ అని.. నిరుద్యోగులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఏమైందని నిలదీశారు. ఫస్ట్‌కు జీతాలే ఇవ్వలేని కేసీఆర్‌కు మళ్లీ అధికారిమిస్తే అంతే సంగతులు అని బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ ప్రభుత్వానికి షాకిచ్చిన ఈసి

(మొదటి పేజి తరువాయి) నిధులు విడుదల చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం అధికారులకు వినతిపత్రం అందించారు. కానీ.. దీనికి ఈసీ అనుమతిని నిరాకరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను ఎన్నికల కమిషన్ తిరస్కరించింది. పెండింగ్ డీఏలు ఇప్పుడు ఎలా ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ప్రశ్నించింది. అయితే.. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ఈ నెల 30 పోలింగ్ జరుగనుంది. అలాగే డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సమయంలో ఎలాంటి పథకాలు అమలు గానీ, డబ్బులు జమ చేసే కార్యక్రమాలు గానీ చేయకూడదు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార వాహనంలో తనిఖీలు



హైదరాబాద్,నవంబర్20(సమ సమాజం): ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచారానికి వినియోగిస్తున్న బస్సులో కేంద్ర ఎన్నికల బలగాలు సోమవారం తనిఖీలు నిర్వహించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరులో నిర్వహించనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరవనున్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణానికి ప్రగతి రథం బస్సు వెళ్తున్న సమయంలో కరీంనగర్ జిల్లా గుండ్లపల్లి టోల్‌గేట్ వద్ద కేంద్ర బలగాలు నిర్వహించాయి. బస్సును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి బలగాలకు సిబ్బంది పూర్తిగా సహకరించారు. ఇదిలా ఉండగా.. సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ నాలుగు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. మానకొండూరు, స్టేషన్‌ఘన్‌పూర్, నకిరేకల్, నల్గొండ నియోజకవర్గాల్లో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై ప్రసంగించనున్నారు.

## పురుగుమందులతో తగ్గుతున్న వీర్యకణాలు

న్యూఢిల్లీ, నవంబర్ 20(సమ సమాజం): పురుగు మందుల ప్రభావంతో మగవారిలో వీర్య కణాల సంఖ్య తగ్గిపోతోందని ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ పర్‌స్పెక్టివ్స్ జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం వెల్లడించింది. గత 50 ఏండ్లలో ప్రపంచవ్యాప్తంగా ఒక మిల్లీలీటర్ వీర్యంలో ఉండే కణాల సంఖ్య 50 శాతం తగ్గిపోయిందని పరిశోధకులు మెలిస్సా పెర్రీ వెల్లడించారు. ఇండ్లు, ఉద్యానవనాలు, ఆహారం మీద చల్లే ఆర్గానో ఫాస్ఫేట్స్, ఎన్-మిథైల్ కార్బమేట్స్ వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని ఆమె తెలిపారు.ఈ పురుగు మందులు సంతానోత్పత్తిపై ప్రభావం చూపిస్తాయని డాక్టర్ అలెగ్జాండర్ పాస్టుస్‌జాక్ తెలిపారు. వ్యవసాయ రంగంలో పనిచేసేవారు ఈ పురుగు మందుల ప్రభావానికి ఎక్కువగా గురవుతారని వెల్లడించారు.

## బరిలో 221 మంది మహిళలు

హైదరాబాద్, నవంబర్ 28(సమ సమాజం): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 221 మంది మహిళలు పోటీ లో నిలిచారు. వీరిలో భారాస, కాంగ్రెస్, భాజపా-జనసేన, సీపీఎంలు కలిపి 36 మందికి టికెట్లు ఇచ్చాయి. బీఎస్పీ తరఫున మరో 9 మంది బరిలో ఉన్నారు. మిగతా వారంతా స్వతంత్రులే. చట్టసభ ల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని గొంతెత్తిన ప్రధాన పార్టీల్లో.. ఒక్కటి కూడా కనీసం అందులో సగం సీట్లనైనా మహిళలకు కేటాయించలేదు. అత్యధికంగా భాజపా 13 మంది మహిళలకు సీట్లిచ్చింది. ఆ పార్టీతో పొత్తు ఉన్న జనసేన ఒక స్థానంలో మహిళను నిలిపింది. కాంగ్రె స్ పార్టీ 12 మందికి, అధికార భారాస 8 మందికి సీట్లిచ్చింది. ఈ ఎన్నికల్లో మొత్తం అభ్యర్థులు 2,29 0 మంది కాగా.. వారిలో 2,068 మంది పురుషులు, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. స్వతంత్ర అభ్య ర్థులుగా ఉన్న మహిళల్లో ఎక్కువ మంది ప్రధాన పార్టీల అభ్యర్థులకు అనుయాయులే. ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్లు, ఓట్ల లెక్కింపు ఏజెంట్లు, వాహనాల వినియోగం తదితర అవసరాల కోసమే ప్రధా న అభ్యర్థులు.. మహిళలను స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలుపుతున్నాయి. 2018 ఎన్నికల్లో 140 మంది మహిళలు పోటీ చేశారు. ఆ ఎన్నికలతో పోలిస్తే ఈ దఫా సుమారు 81 మంది అధికంగా పోటీ చేస్తున్నారు. అప్పట్లో ప్రధాన పార్టీలు 30 మంది మహిళా అభ్యర్థులకు టికెట్లు ఇచ్చాయి.

## పోలింగ్ బూత్‌లపై ఏజెంట్స్ ఫార్ములా




హైదరాబాద్, నవంబర్ 18(సమ సమాజం): పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌ల్లో తమ వాళ్లను పెట్టుకొని పట్టు సాధించడానికి ఎమ్మెల్యే అభ్యర్థులు కొత్త ట్రెండ్‌ను ఫాలో అవుతున్నట్లు కనిపిస్తోంది. పట్టు పెంచుకోవడానికే పార్టీలు తమ అనుచరులను ఇండిపెండెంట్ లుగా బరిలోకి దింపినట్లు తెలుస్తోం ది. రాష్ట్రంలో119 అసెంబ్లీ స్థానాల్లో దాఖలైన మొత్తం నామినేషన్లలో 2,290 అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో వందలాది మంది పార్టీ ఎమ్మెల్యేల అనుచరులే కావడం గమనార్హం. సాధారణంగా పోలింగ్ రోజు బూత్‌లో పోటీ చేసే అభ్యర్థి తరపున ఒక పోలింగ్ ఏజెంట్, ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి మరో ఇద్దరు వ్యక్తులకు దశల వారీగా అనుమతి ఉంటుంది. అయితే పోలింగ్ బూత్‌లో గట్టి పట్టు సాధించాలంటే పార్టీ ఏజెంట్‌తో పాటు ఆయనను సపోర్ట్ చేసేందుకు మరో ఒక్కరిద్దరు ఉండాలని అభ్యర్థులు భావిస్తున్నారు. అప్పుడే పోలింగ్ బూత్ పై తమ బలాన్ని నిరూపించుకునే అవకాశం ఉంటుందనేది అభ్యర్థుల ధీమా. వివాదాస్పద ప్రాంతాలు, పార్టీలు గలాటా సృష్టించే ఏరి యాల్లో అభ్యర్థులు అనుచరులను పోటీలో దించే ఫార్ములా వాడినట్లు తెలుస్తోంది. ఎన్నికల బరిలో ఒకరిద్దరు తమ వాళ్లే ఉన్నా ప్రతి బూత్‌లో తమ ఏజెంట్‌తో పాటు తమ అనుచరుల ఏజెంట్ల బలం ఉంటుంది. దీంతో ఎన్నికల రోజున ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అ భ్యర్థులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని సెన్సిటీవ్ ఏరియాల్లో బడా పార్టీల అభ్యర్థులు ఏజెం ట్స్ ఫార్ములా ఫాలో అవుతున్నారు. హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ, గోషామహల్, నాంపల్లి, ముషీరా బాద్, అంబర్‌పేట్, జూబ్లీహిల్స్, ముథోల్, బోధన్, నిజామాబాద్, వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్, పరకాల, నర్సంపేట్ తదితర నియోజకవర్గాల్లో పలు పార్టీ అభ్యర్థులు ఇప్పటికే తమ అనుచరులతో నామినేషన్ వేయించినట్లు సమాచారం.

## మరోసారి తెరపైకి ఢిల్లీ లిక్కర్ స్కామ్



(మొదటి పేజి తరువాయి) ఈడీని ఆదేశించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు మనీలాండరింగ్ వ్యవహారంలో గతేడాది అరెస్టైన అభిషేక్ బోయినపల్లి.. తన అరెస్టు చట్టబద్ధతను సవాల్? చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్?ను కొట్టివేయడంతో.. సుప్రీంలో పిటిషన్? దాఖలు చేశారు. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం నేడు విచారణ జరిపింది. వాదనల సందర్భంగా పీఎంఎల్?ఏ సెక్షన్? 19 పరిగణనలోకి తీసుకోకుండా అభిషేక్?ను అరెస్ట్? చేశారని ఆయన తరఫు న్యాయవాది ముకుల్? రోహత్గి పేర్కొన్నారు. సీబీఐ కేసులో బెయిల్ వచ్చిన తర్వాత.. ఈడీ కేసులో అరెస్టు చేశారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అభిషేక్ బోయినపల్లి లేవనెత్తిన అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలని ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్? అధికారులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 5 రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని ఆదేశించిన సుప్రీం.. ఈడీ కౌంటర్‌కు రిప్లై దాఖలు చేయాలని అభిషేక్ తరఫు న్యాయవాదులకు సూచించింది. ఈ మేరకు తదుపరి విచారణను డిసెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు.. అభిషేక్ బోయినపల్లి బెయిల్ పిటిషన్?ను వ్యతిరేకిస్తూ ఈడీ అధికారులు సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేశారు. రూ.3.85 కోట్లు ఇండో స్పిరిట్స్ కంపెనీ నుంచి అభిషేక్‌కు బదిలీ అయ్యాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చిన్నగా మొదలై.. పెను దుమారం..: రెండు సంవత్సరాల క్రితం ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కామ్ తతంగంలో.. ఊహించని పరిణామాలు, రోజుకో మలుపులతో గల్లిగల్లీన ప్రకంపనలు సృష్టించింది. ఓ చిన్న ఆరోపణతో మొదలైన ఈ వ్యవహారం.. పెను దుమారమే రేపి, అత్యున్నత స్థాయి నేతల అరెస్టులకు దారితీసింది. వరుస సోదాలు, రోజుల తరబడి విచారణలతో ఢిల్లీ మద్యం కుంభకోణం దేశవ్యాప్తంగా మంటలు రేపింది. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా అరెస్టు, బీఆర్?ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడీ విచారణ పరిణామాలతో దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇదే కేసులో మనీలాండరింగ్?కు పాల్పడ్డారన్న ఆరోపణలతో అరెస్టైన హైదరాబాద్?కు చెందిన అభిషేక్? బోయినపల్లి తన అరెస్ట్? చట్టబద్ధతపై తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లను ప్రజలు నమ్మరు

### కవితకు తనను విమర్శించే అర్హత లేదు

### బిజెపి అధికారంలోకి రాబోతోంది: అర్వింద్



నిజామాబాద్, నవంబరు 20(సమ సమాజం): నిజామాబాద్ లోక్‌సభ సెగ్మెంట్‌లో 7 స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుందని ఎంపి ధర్మపురి అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. కాంగ్రెస్ హేమా హేమీలకు ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయిన కవితకు మా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కవిత ఇక ఎక్కడ పోటీ చేసినా ఓటమి తప్పన్నారు. . బీఆర్ఎస్ పార్టీ ఓటమికి కేటీఆర్ కవితలే కారణం అవుతారని అన్నారు. డిసెంబర్ 3వ తేదీ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సగం మంది ఆ పార్టీలో ఉండరని అన్నారు. కవితపై ఈడీ విచారణ కొనసాగుతోంది. ఆధారాలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కాపాడుతోం దన్నారు. కోరుట్లలో పద్మశాలి బంధుకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. కోరుట్లలో 20 శాతం పైగా ఓట్ల మెజార్టీతో నేను గెలుస్తాను. కవిత నన్ను ఓడించడం కాదు.. వాళ్ల కార్యకర్తలే ఆమెను గత ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేసుకోవాలన్నారు.. తెలంగాణలో బీజేపీ పార్టీకి స్పష్టమైన మెజార్టీ వస్తుందన్నారు. ఉత్తర తెలంగాణలో స్వీప్ చేస్తామని ఎంపీ అరవింద్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలు ఇచ్చిందని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే ఆరుగురు ముఖ్యమంత్రులు ఉంటారని ఎంపీ విమర్శించారు. కాంగ్రెస్ కర్ణాటకలో ఇచ్చిన 5 హామీలనే నెరవేర్చలేకపోతోందన్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వెళ్లకుండా ఉంటారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసినా వృథా అని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ పనులు సరిగ్గా చేశామని కేసీఆర్ చెప్పగలరా? అని అర్వింద్ నిలదీశారు. రాష్ట్రంలో ఫలానా పనులు చేశామని చెప్పడానికి కేసీఆర్ వద్ద ఏమీ లేదన్నారు. అందుకే బీజేపీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని విమర్శించారు. బీజేపీకి ప్రజల నుంచి వస్తోన్న ఆదరణ చూసి కేసీఆర్‌కు భయం పట్టుకుందన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబం వల్లే తెలంగాణ రాలేదని, ప్రజలందరి పోరాటం వల్లే వచ్చిందన్నారు. మెడికల్ కాలేజీల కోసం సీఎం కేసీఆర్ అప్లై కూడా చేయలేదని, దేశానికి 157 కాలేజీలు ఇచ్చిన ప్రధాని మోదీ, తెలంగాణకు ఒక్కటి కూడా ఎందుకివ్వలేదని కరీంనగర్ సభలో అడగడం సిగ్గు చేటని అన్నారు. మెడికల్ కాలేజీల కోసం కేంద్రానికి దరఖాస్తు కూడా పంపించని కేసీఆర్ వాటి గురించి మాట్లాడడానికి కూడా అర్హత లేదన్నారు. కరీంనగర్, వరంగల్, జగిత్యాలతో పాటు తీగలగుట్టపల్లి ఆర్వోబీ, రైల్వే లైన్ నిధులన్నీ తానే తీసుకొచ్చానన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి ఫోజులు ఇచ్చారని మండిపడ్డారు. ఈ విషయంపై కేసీఆర్ చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడి జైలుకు వెళ్లానని చెప్పారు. ప్రజల కోసం, ధర్మం కోసం పోరాడే వారిని, బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని కర్ణాటక నుంచి రైతులు, యువకులు తెలంగాణకు వచ్చి ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యం అంటేనే దోపిడి

(మొదటి పేజి తరువాయి) జరుగుతున్నయే. కానీ కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్ల పాలనలో కనీసం మంచి నీళ్లు కూడా ఇయ్యలే’ అని సీఎం విమర్శించారు.బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు కమ్యూనిస్టు సోదరులంతా మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కోరారు. లింగయ్య ప్రజల్లో ఉండే మనిషి. ఆయన వ్యక్తిగత పనులు ఏ రోజు అడగలేదు. కాల్వలు, అయిటిపాముల ఎత్తిపోతల, బ్రాహ్మణ వెల్లెంల, హాస్పిటళ్ల గురించి అడిగిండు. ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి, బ్రహ్మాండంగా గెలిపించండి. లింగయ్య గెలుపును ఎవడు ఆపలేడు. ప్రజా శక్తి ముందు వ్యక్తులు ఎవరేం చేయలేరు. కాయలు ఉన్న చెట్టు మీదనే రాళ్లు పడుతాయి. రందీ పడాల్సిన అవసరం లేదు. ఇంత ప్రజా శక్తి నీ వెంట ఉన్నది.. తప్పకుండా విజయం నీదే.. అందులో అనుమానమే లేదు. లింగయ్యను గెలిపించండి.. ఇది వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి, ప్రత్యేక శ్రద్ధ పెట్టి దీన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

## కామారెడ్డిలో పాగాకు కెసిఆర్ మాస్టర్ ప్లాన్




- నమ్మితే రైతులు నట్టేట మునగడం ఖాయం
- కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ప్రజలకు సేఫ్
- మాజీమంత్రి షబ్బీర్ అలీ హెచ్చరిక

కామారెడ్డి,నవంబరు 20(సమ సమాజం): కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌తో ఇక్కడి రైతులను మోసం చేయాలని చూశారని, కానీ రైతులు తిరగబడడంతో తాత్కాలికంగా కెసిఆర్ తన నిర్ణయాన్ని మానుకున్నారని రైతులు గుర్తించాలని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. కెసిఆర్‌ను కామారెడ్డిలో అడుగు పెట్టనిస్తే ఉన్న భూములను కూడా గుంజుకుంటారని అన్నారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్,కొండపోచ్చ సాగర్‌ల నిర్మాణంతో అక్కడి రైతులను రోడ్డున పడేశారని అన్నారు. భూముల ధరలు పెరిగితే వారికి ఐదారు లక్షలే ఇచ్చి వారిని రోడ్డున ఎందుకు పడేశారని అన్నారు. దమ్ముంటే భూములు కోల్పోయని రైతులకు తమ ఫామ్‌హౌజ్ భూములను ఇవ్వగలరా అని షబ్బీర్ సవాల్ చేశారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో షబ్బీర్ మాట్లాడుతూ... కామారెడ్డి నుంచి సీఎం అభ్యర్థి అయిన రేవంత్ రెడ్డి బరిలో ఉన్నారని... తనకోసం కష్టపడే దాంట్లో రెట్టింపు స్థాయిలో కష్టపడి రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రేవంత్ రెడ్డిని కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం కేసీఆర్‌ను ఇక్కడి నుంచి తరిమి కొట్టాలన్నారు. కామారెడ్డిలో ఉన్న భూములను లాక్కునేందుకే కేసీఆర్ ఇక్కడికి వస్తున్నారని విరుచుకుపడ్డారు. కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని షబ్బీర్ అలీ కోరారు. మరోవైపు నిజామాబాద్ అర్బన్ నుంచి షబ్బీర్ పోటీకి దిగడంతో కాంగ్రెస్ నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ.. కామారెడ్డి యోజకవర్గాన్ని వదలి రావడం బాధగా ఉన్నా.. నిజామాబాద్ ప్రజల ప్రేమ ఆ బాధను మరిచిపోయేలా చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే ప్రజాప్రభుత్వం వస్తుందని పేర్కొన్నారు. నిజామాబాద్ ప్రజలు కాంగ్రెస్ గెలుపులో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ సర్కార్ ను గద్దె దించాలని కోరారు.

# దక్షిణ మధ్య రైల్వేకు భారీ షాక్..

## రైలులో ఏసీ పనిచేయనందుకు జరిమానా విధించిన కంజ్యూమర్ ఫోరం



హైదరాబాద్, నవంబర్ 20 (సమ సమాజం): దక్షిణ మధ్య రైల్వేకు కంజ్యూమర్ ఫోరం షాక్ ఇచ్చింది. విద్యుత్తు అంతరాయం కారణంగా రైలులో ఏసా పనిచేయనందుకు భారీ మొత్తంలో జరిమానా విధించింది. 3 ఏసీ కంపార్ట్‌మెంట్లలో గంటల తరబడి ఏసీలు, ఫ్యాన్లు పనిచేయలేదని కేవీఎస్ అప్పారావు అనే వినియోగదారుడు జిల్లా కంజ్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేశాడు. దీంతో సదరు వ్యక్తికి రూ.15,000 చెల్లించాలని దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్)ని జిల్లా వినియోగదారుల ఫోరం ఆదేశించింది. ఈ ఏడాది ఏప్రిల్ 5వ తేదీన విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు తన కుమార్తెతో కలిసి కేవీఎస్ అప్పారావు గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించాడు. అయితే తాము ప్రయాణించిన రోజున రాత్రి 8.40 గంటలకు రైలు బయలుదేరిందని, రాత్రి 10 గంటల ప్రాంతంలో రాత్రి భోజనం ముగించుకుని నిద్రపోయామని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే తమ కంపార్ట్‌మెంట్‌లో ఏసీలు, ఫ్యాన్లు పనిచేయకపోవడంతో ఊపిరాడక అర్ధరాత్రి వరకు ఇబ్బంది పడినట్లు తెలిపాడు. ఈ సమస్యపై తొలుత ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ)కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాజమండ్రి చేరుకున్న తర్వాత టీటీఈ, ఇతర అధికారులు రైలులో విద్యుత్ లోపం వల్లే సమస్య వచ్చిందని, ఏలూరు స్టేషన్‌కు చేరుకున్న తర్వాత పరిష్కరిస్తామని తెలిపారన్నారు.ఏలూరు స్టేషన్‌కు గంట ఆలస్యంగా 1.40 గంటలకు, విజయవాడ 2.30 గంటలకు రైలు చేరుకుందని, తమ ప్రయాణ సమయంలో వెంటిలేషన్ కూడా లేకపోవడంతో ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చిందని అప్పారావు తన ఫిర్యాదులో తెలిపారు. ఏప్రిల్ 6వ తేదీన విజయవాడ స్టేషన్ నుంచి ఉదయం 4.40 గంటల నుంచి కరెంటు వచ్చే వరకు రైలు కదలలేదన్నారు. తాను, తన కుమార్తెతో పాటు ఇతర ప్రయాణీకులు ఎదుర్కొన్న కష్టాలను వివరిస్తూ రైల్వేకు లేఖ రాశానని, పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసినా స్పందన రాలేదన్నారు. రైలులో డీజిల్ జనరేటింగ్ (డీజీ) సెట్‌లు పనిచేయకపోవడం వల్ల ఏసీ ప్లాంట్లకు విద్యుత్ సరఫరా అందుబాటులో లేదని ఆర్టీఐ దాఖలు చేయడం ద్వారా తెలుసుకున్నానని అప్పారావు తెలిపారు. తమకు సీట్లు కేటాయించిన కంపార్ట్‌మెంట్‌లో ఏసీ, ఫ్యాన్లు పనిచేయకపోవడంపై తగిన పరిహారం చెల్లించాలని కోరుతూ ఆయన ఫిర్యాదులో డిమాండ్ చేశారు.ఏసీ వైఫల్యం, ప్రయాణ సమయంలో జాప్యం, నిర్లక్ష్యం, సేవా లోపాన్ని స్పష్టంగా చూపిస్తుందని విచారణ సందర్భంగా.. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెసల్ కమిషన్ %-- ××% స్పష్టం చేసింది. రైలు ప్రయాణంలో డ్రైవర్‌లకు డ్యాష్‌బోర్డ్ లైట్లు ముఖ్యమైనవి. ఈ లైట్లు సరిగ్గా పని చేయకపోతే ప్రమాదం సంభవించవచ్చు. పని చేయని డాష్‌బోర్డ్ లైట్లను పరిష్కరించడానికి, డిమ్మర్ స్విచ్‌ని తనిఖీ చేసి, అవసరమైతే నిపుణులతో బాగు చేయించాలి. సురక్షితమైన డ్రైవింగ్ కోసం డాష్‌బోర్డ్ లైట్లను నిర్వహించడం చాలా అవసర అని కోర్టు అభిప్రాయపడింది. విద్యుత్ సరఫరా కనెక్షన్లు లేకపోవడమే బోర్డులు పనిచేయకపోవడానికి కారణమని బీఎంటీసీ అధికారులు కోర్టుకు విన్నవించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ కేసులో ఫిర్యాదుదారుడికి నష్టపరిహారం కింద రూ.15 వేలు చెల్లించాలని, మరమ్మత్తులన్నింటినీ సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తూ కంజ్యూమర్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా గుంతకల్లు, విజయవాడ డివిజన్లలో కారిడార్ బ్లాక్ కారణంగా పలు రైళ్లను పూర్తిగా రద్దు చేయగా, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. బిట్రగుంట %వీ+=% చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, తిరుపతి కాట్పాడి ప్యాసింజర్ స్పెషల్ పూర్తిగా రద్దు చేశారు. ఇక పాక్షికంగా రద్దు చేసిన విల్లుపురం తిరుపతి ఎక్స్‌ప్రెస్, పూణే కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్, హటియా %వాపీము% బెంగళూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే తెల్పింది. ఈ మార్పులు నవంబర్ 20 నుంచి 26 వరకు అమల్లో ఉంటాయని పేర్కొంది.

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

**కెసిఆర్ కుటుంబ పదవులు అనుభవిస్తుంది**


**రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయింది**

**కాలేశ్వరం ప్రాజెక్టులో కోట్ల రూపాయలు దుర్వినియోగం**

**ఏడాదిలోనే మేడిగడ్డ వద్ద బ్రిడ్జి పొంగిపోయింది**

**కేంద్ర మంత్రి నితీష్ గడ్కారీ విమర్శలు**

**ఎల్లారెడ్డి సకలజనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్న గడ్కరి**



హైదరాబాద్,నవంబర్20(సమ సమాజం): రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని కెసిఆర్ కుటుంబ పదవులు అనుభవిస్తుందని కేంద్రమంత్రి నితీష్ గడ్కరి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని కేంద్ర మంత్రి నితీష్ గడ్కారీ విమర్శించారు . తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రివర్యులు నితీష్ గడ్కారీ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎల్లారెడ్డి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి చర్చి కాంపౌండ్ లో ఏర్పాటు చేసిన సకలజనుల విజయ సంకల్ప సభకు కేంద్ర మంత్రివర్యులు నితీష్ గడ్కరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. కాలేశ్వరం ప్రాజెక్టులో అనేక కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. నిర్మించిన ఏడాదిలోని మేడిగడ్డ వద్ద బ్రిడ్జి పొంగిపోయిందని ప్రజాధనం మట్టిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతకుముందు తాను కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్ట్ అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. కానీ కాలేశ్వరం ను డిజైన్ కేసీఆర్ మాత్రమే డిజన్ చేశారని తప్పుడు డిజైన్ చేయడం వల్ల తప్పిదం వల్ల ప్రాజెక్టు కూలిపోవడం నాకు చాలా బాధాకరంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకు నైపుణ్యమిస్తే ఉమ్మడి నిజామాబాద్ అభివృద్ధి చెందుతుంది కానీ దౌర్భాగ్యం పరిస్థితి వల్ల సీఎం కేసీఆర్ వల్లే ఎంతో మంది నిరుద్యోగులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్ తన కుటుంబం పై ఉన్న ధ్యాస తెలంగాణ నిరుద్యోగుపై లేదన్నారు.ఎల్లారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డిని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఎల్లారెడ్డిని కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేసుకోవాలన్నారు. మెదక్ ఎల్లారెడ్డి రుద్రూర్ వరకు 900 కోట్లతో రోడ్డు నిర్మాణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగులు అనేకమంది ఉన్నారని ఈ ప్రాంతంలో ఒక్క పరిశ్రమలు లేవన్నారు. తెలంగాణలో అధికారం వస్తే ఈ ప్రాంతంలో విత్తన ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రోడ్ల సమస్యలు బాగా ఉన్నాయని ఎల్లారెడ్డి ప్రజలు బిజెపికి ఆశీర్వదించి సుభాష్ రెడ్డిని గెలిపిస్తే రోడ్ల విషయంలో సుభాష్ రెడ్డి అడిగిన అన్ని పనులను కేంద్ర నిధులతో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో కేంద్రం ఇచ్చిన విధులతోనే భారాస సర్కార్ పథకాలు చేపట్టిందని కేంద్ర రాష్ట్ర రోడ్డు రహదారుల శాఖ మంత్రివర్యులు పేర్కొన్నారు. అంతేకానీ పథకాల్లో రాష్ట్ర నిధులు సూన్యమన్నారు. పంటలకు మద్దతు ధర కల్పించింది ఎరువులకు సబ్సిడీ ఇచ్చిన ఘనత మోడీదేనాని కొనియాడారు. తెలంగాణలో అన్ని రేట్లు ఎక్కువయినని విమర్శించారు. దేవాలయ భూములను అన్యకాంతం చేసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెచ్చిన ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయకుండా రైతులను ఆయుష్మాన్ భారత్ అమలు చేయకుండా పేదలకు కేసీఆర్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారులకు రాగానే ఫజల్ భీమా ఆయుష్మాన్ భారత్ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అంటే కుటుంబ పాలనాని గడ్కారీ విమర్శించారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని ఇది ఎక్కడి సాంప్రదాయమని మండిపడ్డారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకంగా మేం పోరాడుతున్నాం యువత బలిదానాలతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి తన కుటుంబ అభివృద్ధి కోసం పని చేస్తున్నారు. ఇది కుటుంబ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఎన్నికలు కుటుంబ పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం నుంచి సీఎం కొడుకు కావాలని, మంత్రి నుంచి మంత్రి కొడుకు కావాలని ఇలా కుటుంబం కుటుంబం పాలన కొనసాగుతుందని ఎద్దేవ చేశారు. దేశంలోనే ప్రాంతీయ పార్టీలు కుటుంబ ప్రయోజన కోసం పాలిస్తుండగా బిజెపి మాత్రం దేశం కోసం పాలన సాగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన పోవాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అండగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణలో పండించిన వరి ధాన్యం క్వింటాల్ కు 3100 కనీసం మద్దతు ధరతో సేకరిస్తామన్నారు. చిన్న సన్న కారు రైతులకు ఎరువుల విత్తనాల కొనుగోలు కోసం 2500 రూపాయలు కేటాయిస్తామన్నారు. మహిళా సంఘాలకు ఒక శాతం వడ్డీతోనే రుణాలు. అరులైన పేదలకు గ్రామాల్లో ఇంటి పట్టాల పంపిణీ. అరులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక వ్యవస్థ. పేదలకు 10 లక్షల రూపాయల వరకు కార్పొరేస్తాయి వైద్యం. ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు ప్రతి సంవత్సరం నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర జల వనరుల సలహాదారలు వేదిరే శ్రీరామ్, జిల్లా ఇంచార్జ్ ఎర్రం మహేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, డా.మర్రి రాం రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ సుభాష్ మాలిక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాపురెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రవి గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ లింగరావు, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ దేవేందర్, సీనియర్ నాయకులు బాలకిషన్, వైస్ ఎంపిపి పెద్దెడ్ల నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి , హాఫీజ్ పటేల్, యునిస్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అన్ని మోర్చాల అధ్యక్ష కార్యదర్శులు, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై నేరంపై పక్కా సాక్ష్యాధారాలు ఉన్నాయి

**ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి**

అమరావతి,నవంబర్20(సమ సమాజం): ఏపీ స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు నాయుడికి ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి స్పందించారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఇచ్చిన తీర్పును తమకు అనుకూలంగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తద్వారా ప్రపంచానికి ఒక తప్పుడు సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుపై నేరాన్ని నిరూపించేందుకు అవసరమైన పక్కా సాక్ష్యాధారాలు ఉన్నాయన్నారు. సీఎం చెప్తేనే డబ్బులు విడుదల చేశామని అధికారులు నోట్ ఫైల్ లో పేర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. ఇంత జరిగినా అసలు ఇది స్కాం కాదని, చంద్రబాబు ప్రమేయం లేదని ఎలా చెప్తారని ప్రశ్నించారు. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు పాత్ర లేదని కోర్టులో నిరూపించుకోవాలన్నారు. చంద్రబాబు పై ఇంకా నాలుగు కేసులున్నాయని గుర్తుచేశారు. రాజకీయంగా చంద్రబాబు లోపలున్నా,బయట ఉన్నా ఒకటేనని సజ్జల వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాలు లేదా వయసును అడ్డుపెట్టుకుని కేసుల నుంచి బయట పడాలని చూస్తున్నారని అన్నారు.

# కెసిఆర్ అహంకారానికి..ప్రజల ఆత్మగౌరవానికి మధ్య పోరు



(మొదటి పేజి తరువాయి) వస్తున్నాయని తేలుతోందని, 80 నుంచి 85 సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని ధీమా వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలన, సమైక్య పాలకుల ఆధిపత్యం, తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన పాలనా విధ్వంసంగా మూడు దశల్లో చూడవచ్చు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కెసిఆర్ నిజాం నిరంకుశ పాలనను తలపిస్తున్నారని అన్నారు. సమైక్య పాలనలో లేని ఆధిపత్య ధోరణి కనబర్చడం ద్వారా నయా నియంతగా కెసిఆర్ అవతరించారని అన్నారు. దీనినే ప్రజలు జీర్ణించుకోవడం లేదని, అందుకే కెసిఆర్ ఓటమికే ప్రజలు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. దీంతో స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ అన్నారు..ఈ ఎన్నికల్లో ప్రజలు విస్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవు తున్నాయా అంటూ ప్రశ్నిస్తున్న కేసీఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఎక్కడా నియంతలు లేరని ముందు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించాలన్న కసితో ఎస్సీటీ,ఎస్టీ బీసీలు ఉన్నారు. వారి ఓట్లను చీల్చి కేసీఆర్‌కు సహకరించే వ్యూహంలో భాగంగానే బీసీని సీఎం చేస్తామంటూ బీజేపీ ప్రకటించింది. రాష్ట్రంలో ఆ పార్టీకి 110 సీట్లలో డిపాజిట్లు కూడా రావు. అటువంటి పార్టీ బీసీని సీఎం చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ధరణి వల్ల కాస్రా పహాణీల్లోని పేదలందరి పేర్లూ పోయి.. పాతకాలంలో నక్సలైట్ల ప్రభావంతో ఊరు వదిలి వెళ్లిపోయిన దొరలు కొత్తగా భూస్వాములుగా తయారయ్యారు. అందుకే ధరణి స్థానంలో భూమాత సాఫ్ట్‌వేర్‌ను తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని అన్నారు. ధరణి పేరుతో భూ దోపిడీ జరిగింది. అందుకే ధరణిని రద్దు చేస్తామంటే కేసీఆర్‌కు ఎక్కడలేని ఆగ్రహం వస్తోందని అన్నారు. ధరణి లేకపోతే రైతుబంధు, రైతుబీమా, రుణాల రద్దు వంటివి ఉండవని అబద్ధాలు చెప్పి ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నారని అన్నారు. ధరణి రాకముందు రైతుబంధు, రైతు బీమా, పంట రుణాల మాఫీ జరగలేదా అన్నది కెసిఆరే చెప్పాలన్నారు. ధరణి పేరుతో జరిగిన భూ దోపిడీపై సంపూర్ణ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇకపోతే ఎస్సీ వర్గీకరణకు కేంద్రం తల్చుకుంటే 48 గంటల్లో ఆర్డినెన్స్ ఇవ్వొచ్చు. వెంకయ్య నాయుడు కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇదే హైదరాబాద్‌లో మందకృష్ణ ఏర్పాటు చేసిన సభకు వచ్చి వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. కానీ, ఇంతవరకు జరిగిందేమీ లేదు. మాదిగ సామాజిక వర్గం ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్‌కు పడకుండా ఈ ఎత్తుగడ వేస్తున్నారు తప్ప వారికి వర్గీకరణపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదంటూ కేసీఆర్ దుష్ప్రచారం చేయడం చూస్తుంటే వారిలో ఎంతగా భయం ఆవరించి ఉందో అర్థం చేసుకోవచ్చారు. విద్యుత్ కొనుగోళ్లలో ఉన్న అక్రమాలను మాత్రమే తాము అడ్డుకుంటామని, నిరంతర విద్యుత్‌ను కెసిఆర్ లాగా కాకుండా పక్కాగా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ అవినీతిని ఆపితే ఏ సంక్షేమ పథకాన్నయినా అద్భుతంగా అమలు చేయవచ్చు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అంచనాలను 200 శాతం పెంచారు. దీంట్లో 50 శాతం కేసీఆర్ కుటుంబం, కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్లింది. ఈ భారీ అవినీతిని ఆపితే, ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు సాధ్యమేనని విశ్లేషించారు. ఇకపోతే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని, యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటాం. దీనికోసమే ఒక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని రేవంత్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం ఇచ్చిందని, దాన్ని తాము గౌరవిస్తామని.. కేసీఆర్ పాలనలోలా తమ పాలనలో నిర్బంధాలు ఉండబోవన్నారు. తమ ఆరు గ్యారెంటీలు అసాధ్యమన్న కేసీఆర్.. వాటినే కొంత పెంచుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టి తమ గ్యారెంటీలకు రాజముద్ర వేశారని చెప్పారు. కేసీఆర్ కుటుంబానికి తెలంగాణ అనేది బంగారు గుడ్డు పెట్టే బాతు మాత్రమేనని, ఇంతకాలం గుడ్డు తిని.. ఇప్పుడు బాతును తినాలని చూస్తున్నారని విమర్శించారు. అందుకే వారిని బహిష్కరించేందుకు తెలంగాణ సమాజం సిద్ధమైందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారం కోల్పోతున్నామనే సీఎం కేసీఆర్ ఆలోచన లేకుండా విచక్షణా రహితంగా మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి అందలేదని, అందుకే మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. నిరంకుశ నిజాంకు పట్టిన గతే కల్వకుంట్ల కుటుంబానికి తెలంగాణ ప్రజలు రుచి చూపించబోతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు ఇదే చివరి ఉద్యమం కావాలని, ప్రజలను బానిసల్లా చూస్తోన్న కేసీఆర్ ను గద్దె దించాలని పిలుపునిచ్చారు. 2 లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యూపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, విద్య, వైద్యం, వ్యవసాయం రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేస్తామని, మహిళలకు చేయూత అందిస్తామని వివరించారు. మార్పు రావాలంటే కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అయోధ్య వేళ మరో దీపావళి



(మొదటి పేజి తరువాయి) జనగామకు ఇచ్చిన పాలిటెక్నిక్ కాలేజీ హామీ నెరవేరనేలేదని అన్నారు. అప్పుడు ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఇప్పుడు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి భూ కబ్జాలకు పాల్పడే వాళ్లేనని అమిత్ షా విమర్శించారు. బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చూపిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. జనగామలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. 'అయోధ్య రామ మందిరం జనవరిలో ప్రాణ ప్రతిష్ట చేయబోతున్నారు. బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చేపిస్తాం. తెలంగాణలో బీజేపీ వస్తే అవినీతికి పాల్పడిన అందరినీ జైలుకు పంపుతాం. పార్లమెంట్ నిర్మించిన మోదీ దేశ గర్వాన్ని పెంచిన నాయకుడు. ప్రధాని మోదీ కృషితో చంద్రయాన్ ముద్దాడిన ఘనత మనది. మిషన్ కాకతీయ అంటేనే కమీషన్. 4 శాతం ముస్లిం రిజర్వేషన్ తీసేసి ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతాం. 2024లో మరోసారి మోదీని ప్రధానిని చేద్దాం.' అని ప్రజలకు అమిత్ షా పిలుపునిచ్చారు.

# మూడు రోజుల పాటు ప్రధాని తెలంగాణ పర్యటన

**25, 26, 27 తేదీల్లో పర్యటన ఖరారు**

**షెడ్యూల్‌ను ప్రకటించిన ప్రేమేందర్ రెడ్డి**



హైదరాబాద్, నవంబర్ 20 (సమ సమాజం): తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు నిర్మల సీతారామన్, దేవేంద్ర ఫడ్నవిస్‌లు ఇక్కడి బీజేపీ అభ్యర్థులకు మద్ధతుగా ఒక్కొక్క రోజు ప్రచారం చేపట్టనున్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి వారి షెడ్యూల్‌ను ప్రకటించారు. సోమవారం మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రధాని మోదీతో సహా పార్టీ అగ్ర నేతలు తెలంగాణలో ఉదృతంగా పర్యటిస్తారని తెలిపారు. పర్యటనలో భాగంగా 25, 26, 27 తేదీల్లో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు తెలంగాణలో ఉండనున్నట్టు వెల్లడించారు. మంగళవారం (నవంబర్ 21) నిర్మల సీతారామన్ జూబ్లీహిల్స్‌లో.. దేవేంద్ర ఫడ్నవిస్ ముషీరాబాద్‌లో పర్యటిస్తారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 24, 26, 28వ తేదీలలో మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఇక 23, 25, 26, 27వ తేదీలలో నాలుగు రోజుల పాటు జేపీ నడ్డా పర్యటన ఉంటుందని చెప్పారు. 23న నడ్డ ముదొల్, సంగారెడ్డి , నిజామాబాద్ అర్బన్‌తో పాటు హైదరాబాద్‌లో రోడ్డు షో నిర్వహిస్తారని, 24, 25, 26వ తేదీలలో యోగి అదిత్యానాథ్ 10 బహిరంగ సభల్లో పాల్గొంటారని, 24, 26వ తేదీలలో రాజ్‌నాథ్ సింగ్ రెండు రోజుల పాటు 6 సభల్లో పాల్గొంటారని వెల్లడించారు. హిమంత బిస్వ శర్మ ఈ నెల 22 నుంచి 27 వరకు అనేక బహిరంగ సభల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఇక పవన్ కళ్యాణ్ 22న వరంగల్ బహిరంగ సభ, 26న అమిత్ షాతో కలిసి జనసేనా అభ్యర్థికి మద్దతుగా హైదరాబాద్ సభలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి సన్మానం చేస్తా

**కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి సంచలన వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ, నవంబర్ 20 (సమ సమాజం): మన దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ గత నెలలోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం ఎన్నికలు విడతల వారీగా పూర్తయ్యాయి. ఇక మిగిలింది రాజస్థాన్, తెలంగాణలో మాత్రమే. రాజస్థాన్‌లో ఇప్పటికే నవంబర్ 17న తొలివిడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఇక రెండు విడతల్లో అనగా.. నవంబర్ 23, 30 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఇప్పటికే అధికారంలో ఉన్న కాంగ్రెస్ హామీల వర్షం కురిపిస్తూ ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందించారు. కాంగ్రెస్ పై కీలక వ్యాఖ్యలు చేశారు.'రాజస్థాన్‌లో కాంగ్రెస్ గాలి బాగా వీస్తోంది అని ప్రగల్భాలు పలుకుతున్నారు ఆ పార్టీ నాయకులు. అయితే ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ బహిరంగ సభల్లో జనం ఎందుకు రావడం లేదు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గడిచిన ఐదేళ్ల పాలనలో మొద్దు నిద్ర పోయిందని.. ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఇప్పుడు ఏదో ఒక మాయమాటలు చెప్పి అలజడి సృష్టించాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆరోపించారు. అలాంటి వారిని తరిమి కొట్టాలని ప్రజలు నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. మొత్తం 200 అసెంబ్లీ స్థానాలకు గానూ 165 స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని వారు చెప్పుకుంటున్నారు. అయితే వారికి కేవలం 65 స్థానాలు వచ్చినా సన్మానం చేస్తానని ఎద్దేవా చేశారు. ప్రజలు కాంగ్రెస్ తప్పుడు హామీలు, అక్రమాలను ప్రజలు గుర్తుపెట్టుకున్నారని రాబోయే ఎన్నికల్లో తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతార'ని తెలిపారు.

Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
Printed at *Panidhar PUBLICATIONS.* Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, *Editor: GOSUKONDA PRUDHVIRAJU,*
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in